



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 11 జూన్ 2025 పేజీలు 9


## అభివృద్ధికి విరోధకులు

# మోడి, అమిత్‌షా

- ఇద్దరూ కలిసి దేశాన్ని నాశనం చేశారు
- మనువాదం పోవాలి లౌకికవాదం రావాలి
- ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలే
- టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 10): దేశాభివృద్ధికి మోడీ అమిత్‌షా విరోదకులుగా మారారని, కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మండి పడ్డారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని ఈడెన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆద్వర్యంలో నిర్వహించిన జైబాపు, జైభీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కార్యకర్తలతో కలసి భారీ ర్యాలీతో పట్టణ కూడలికి చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిగతా 2లో

స్థానిక ఎన్నికల నిర్వాహణకు

# గ్రహణం వీడేనా..!

- గ్రామపంచాయతిలు, మండలపరిషత్‌ల పాలకవర్గాల పదవీకాలం ముగిసి యేడాదిన్నర గడుస్తున్నా నేటికి ఎన్నికలు జరుగని వైనం
- మాడ్గుల మండలంలో **34** జి.పిలు, **302** వార్డులు, **44**వేల **51** మంది ఓటర్లు
- ఒక జడ్‌పిటిసి, **14** ఎంపిటిసి స్థానాలు, **85** పోలింగ్ కేంద్రాలు
- కులగణన, బిసి రిజర్వేషన్లపై స్పష్టత లేక పాత రిజర్వేషన్ల మేరకే ఎన్నికలా లేక రిజర్వేషన్లు మారనున్నాయా అన్న మీమాంసలో మండల ప్రజలు, ఆశావాహులు




మాడ్గుల మండలపరిషత్ కార్యాలయ సముదాయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 10): ఉమ్మడి మహబూబ్‌నగర్ మొదలు ప్రస్తుత రంగారెడ్డి జిల్లా వరకు 44వేల 51 మంది ఓటర్లు, 34 గ్రామపంచాయతిలు, 302 జి.పి వార్డులతో పాటు ఒక జడ్‌పిటిసి, 14 ఎంపిటిసి స్థానాలకు 85 పోలింగ్ కేంద్రాలు కలిగిన మాడ్గుల మండలంలో ఏ నోటా విన్నా స్థానిక ఎన్నికల గురించే ప్రధానంగా చర్చ సాగుతోంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 2018 నూతన పంచాయతి రాజ్ చట్టం ప్రకారం స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ప్రతి రెండు టర్మ్‌లకు ఒకమారు మార్చేలా చట్టంలో పొందుపర్చగా ఒక టర్మ్ మాత్రమే పూర్తయింది. దీంతో తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే చట్టాన్ని అమలుచేస్తుందా లేక రిజర్వేషన్లు మార్చనుందా అన్న మీమాంస స్థానికుల్లో నెలకొంది. మిగతా 2లో

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శుభప్రద్ పటేల్




వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 10): బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతంపై కేటీఆర్ మార్గనిర్దేశం చేశారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లు తున్నదని, ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ కోసం కష్టపడ్డ వారికే గుర్తింపు ఉంటుందన్నారు.



# "పేదల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం!"

## ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలో... తోటకూర వజ్రేశ్ యాదవ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర,మేజర్ న్యూస్(జూన్,10):** "ఇల్లు అనేది ప్రతి మనిషి కల.. ఆ కలను సాకారం చేయడమే ఇందిరమ్మ పథకం లక్ష్యం," అని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా, మంగళవారం కీసర మండలంలోని దమ్మాయి గూడ మున్సిపల్ కీసర వార్డ్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వజ్రేశ్ యాదవ్, పార్టీ శ్రేణులు మరియు లబ్దిదారులతో కలిసి భూమి పూజ చేసి ఘనంగా శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ, "తెలంగాణ ప్రభుత్వంపై ప్రజల నమ్మకం నిలబడేందుకు ముఖ్యమంత్రి వర్యులు మరియు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు 5 లక్షల రూపాయలు అందించి, స్వంత ఇల్లు గడిచే అవకాశాన్ని కల్పించడం మా ప్రధాన లక్ష్యం," గా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సహకరించాలని ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రేసు పార్టీ అధ్యక్షుడు కోలా క్రిష్ణ యాదవ్, దమ్మాయి గూడ మున్సిపల్ కాంగ్రేసు అధ్యక్షుడు ముప్ప రామారావు, కీసర పిఏసీఎస్ వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఈగ శ్వేతా ముదిరాజు, వేణు, మున్సిపల్ కమీషనర్ నాగమణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామిడి స్వప్న విజయ్ రెడ్డి, చర్లపల్లి కృష్ణా రెడ్డి, కర్రె భిక్షపతి, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కందాడి శ్రవణ్ రెడ్డి, కీసర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర వినోద్, మున్సిపల్ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి విరోధకులు మోడి,అమిత్‌షా



**మొదటిపేజీ తరువాయి...** అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అధికారం లేనిదే బతకలేమనే రీతిలో బీజేపి మత విద్వేశాలను రెచ్చగొడుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి నేటి వరకు కాంగ్రెస్ ఏనాడూ కుల మత రాజకీయాలను ప్రోత్సహించలేదన్నారు. ప్రధానమంత్రిగా ఎంపిక యే అవకాశాలు ఉన్నా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని గౌరవించారన్నారు. బీజేపి లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని జబ్బలు చరిచిందని , ప్రజలు రాజ్యాంగబద్దంగా వారికి బుద్ధి చెపితే 250 సంఖ్య వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని బీజేపి రచించాలని కుట్ర చేస్తుందన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా కన్యాకుమారి నుండి కాశ్మీర వరకు పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీ దేశంలో ఉన్న ఆర్ధిక అసమానతలు, పెత్తందారీ వ్యవస్థ, రాజకీయ సామాజిక వ్యవస్థను అర్ధం చేసుకోగలిగార ని ఈ నేపథ్యంలోనే జైబాపు జైభీమ్ జై సంవిదాన్ పై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందని గ్రహించారని అన్నారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకున్నారన్నారు. గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా ప్రజలకు జైబాపు జైభీమ్ జైసంవిదాన్ లపై ప్రజలను చైతన్యపరుస్తూ ముందుకు పోతున్నారన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి,హోంమంత్రి తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించకుండా విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. బీజేపి కేంద్రంలో అధికారంలోనికి వచ్చి పన్నెండు ఏళ్లు కావస్తుందని వారు ఇచ్చిన మాట ప్రకారం నేటికి 12 కోట్ల ఉద్యోగాల కల్పన చేయాల్సి ఉందన్నారు. పాకిస్తాన్ తో యుద్ధమని ప్రగల్బాలు పలికి తోక ముడిచారని ఎద్దేవా చేశారు. మోడీ మొనగాడని అనుకున్న వారే ట్రంఫ్ చెప్పగానే వెనకడుగు వేయడంతో మోడీ చరిష్మా పూర్తిగా ముడతలు బారి పోయిందన్నారు. ఇందిరా గాంధీ పాకిస్తాన్ సైనికులను 92 వేల మందిని బందించి ముక్కు నేలకు రాయించిందని మరి మోడీ ఏం చేశాడో చెప్పాలన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధంచేసి బంగ్లాదేశ్‌ను ఏర్పాటుచేయడంలో ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ పేరు సంపాదించిన విషయం గుర్తు చేశారు. లౌకికవాద శక్తులు అధికారంలో ఉండాలని మనువాదులు అధికారంలో ఉంటే దేశం సర్వనాశనం అవుతుందన్నారు. దేవుళ్ల పేరిట రాజకీయాలు చేసేవారు కాకుండా భావిభారత పౌరుల హక్కులను కాపాడి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోయే నాయకులు కావాలన్నారు. దేశ సంపద 40 శాతం అదాని, అంబానీ చేతుల్లో బీజేపి పెట్టిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మంత్రి వర్గంలో సహితం బడుగుబలహీన వర్గాలకు పెద్దపీట వేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓసి వర్గానికి చెందిన వారయినా రాహుల్‌గాంధీ ఆదేశాలను పాటిస్తూ రాష్ట్రంలో బీసి కులగణన లెక్కలు తేల్చి అసెంబ్లీలో ప్రవేశపెట్టారన్నారు.

ఎమ్మెల్యే శంకర్‌కు ఉజ్వల భవిష్యత్ ఉంది..

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు రాజకీయంగా మంచి భవిష్యత్ ఉందన్నారు. క్రమశిక్షణ, పట్టుదల ఉన్న నాయకుడు వీర్లపల్లి శంకర్ అని ప్రశంసించారు. సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల వద్దకు చేరుస్తూ శంకర్ చేస్తున్న పనులు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, ఐఎన్‌టియుసి నాయకులు కరుణాకర్, జైబాపు జైభీం జైసంవిదాన్ కార్యక్రమ ఇంచార్జి థారా నాయక్, జైపాల్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచనా కృష్ణారెడ్డి దంపతులు, వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, నాయకులు జమృత్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, రఘు, చల్లా శ్రీకాంత్ రెడ్డి, వీరేశం, సుదర్శన్ గౌడ్, జగదీశ్వర్, కరుణాకర్, సయ్యద్ సాదిక్, విశ్వం తదితరులు పాలొగన్నారు.

## బుగ్గ రామలింగేశ్వర ఆలయం పునర్నిర్మాణం కోసం మంత్రికి వినతి పత్రం అందజేత

### చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేన బీమ్ భరత్



షాబాద్ మేజర్ న్యూస్ ( జూన్ 10 ) :షాబాద్ మండలం కేంద్రంలోని కొమర బండ గ్రామంలో నీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ , ఆలయ కమిటీ మెంబర్స్ మరియు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ ఆద్వర్యంలో ఈ రోజు వారు కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉంది. కావున ఈ ఆలయ పునర్నిర్మాణం కోసం సీజేఎఫ్ నిధులు మంజూరూ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారిని మర్యాద పూర్వకంగా కలిసి వారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న ఆలయకమిటీ చైర్మన్ వెంకటయ్య , మాధవ రెడ్డి , సత్యనారాయణ , రాణి నరహర చారి , ఆయా గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ కమిటీ మెంబర్ సునీత సత్తయ్య , తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దడమే మా లక్ష్యం : కోశికె ఐలయ్య



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 10) : తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని 22వ వార్డు మాజీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య అన్నారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు ఇందిరమ్మ కాలనీ, లక్ష్మీ నగర్ లో సుమారు 65 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి సహకారంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీర్చిదద్దడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. వార్డులలో ప్రజల సౌకర్యాలను గుర్తించి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్యాణ్ నాయక్ దేశ్యా నాయక్, మోహన్ నాయక్, రాగ్యా నాయక్, రాజు నాయక్, వెంకటేశ్ యాదవ్, వెంకట్ రావు,హనుమంత్ గౌడ్, అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికల నిర్వాహణకు

# గ్రహణం వీడేనా..!

**మొదటిపేజీ తరువాయి...** అదేవిధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామని ప్రకటించడంతో పాటు మరో అడుగు ముందుకేసీ తెలంగాణలో కులగణనను సైతం పూర్తిచేసి కేంద్ర అనుమతికి నివేదించిన విషయం విధితమే. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ యేడాది జూన్ చివరి వారంలో లేదా జూలైలో స్థానిక ఎన్నికలు జరుపనున్నట్లు వెలువడుతున్న ఊహాగానాలతో గ్రామాలు, తాండాలలో సర్పంచ్‌లు, వార్డుసభ్యులు మొదలు, ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాలకు పోటిచేసేందుకు సంసిద్ధులై ఉన్న అనేకమంది ఆశావాహుల్లో నూతనోత్తేజం నెలకొంది. అయితే కులగణన, బిసి రిజర్వేషన్ల అమలుపై కేంద్రం నేటికి స్పష్టతనివ్వకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు జరిపితే 2018 నూతన పంచాయతిరాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతిల సర్పంచ్‌లు, వార్డుసభ్యులు, ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాలకు పాత రిజర్వేషన్లనే కొనసాగిస్తుందా లేక రిజర్వేషన్లు మార్చనుందా అన్న ఉత్కంఠ స్థానికంగా బరిలో నిలువాలనుకుంటున్న ఆశావాహులు మొదలు మండల ప్రజల్లో నెలకొంది. అంతేగాకుండ బిసి రిజర్వేషన్లపై స్పష్టత లేకుండ స్థానిక ఎన్నికల నిర్వాహణకు ప్రభుత్వం పూనుకుంటే బీసి సంఘాలు మౌనంగా వుంటాయా అన్నది కూడ ప్రధాన చర్చగా మారుతోంది. ఈనెలాఖరులో లేదా జూలై లో స్థానిక ఎన్నికలకు నోటీఫికేషన్ వెలువడుతుందన్న ప్రచారంతో గ్రామపంచాయతి సర్పంచ్, వార్డుసభ్యులు మొదలు మండల , జిల్లాపరిషత్ ప్రాదేశికస్థానాలకు పోటీచేయాలని ఉవ్విళ్ళూరుతున్న ఆశావాహులు గత కొన్నిరోజుల నుండి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు సేవా కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ఏది ఏమైనా 2024 ఫిబ్రవరి నుండి ఇప్పటివరకు గ్రామపంచాయతిలు, మండలపరిషత్‌లకు పాలకవర్గాలు లేక ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపధ్యంలో సమస్యలు పెరుగడంతో పాటు పర్యవేక్షణ కరువైందని స్థానికులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలకు జవాబుదారితనంతో వ్యవహరించే ప్రజాప్రతినిధులు కొలువుదీరి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఉచిత బస్ పథకం విద్యార్థుల పైన భారమా...

- పెంచిన 20 శాతం బస్ పాస్ ధరలను వెంటనే రద్దు చేయాలి
- ఏ ఐ ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:11): రాష్ట్ర ఆర్టీసీ బస్ పాస్ ధరలను పెంచుతూ తీసుకున్న నిర్ణయం ను వెంటనే వెనక్కు తీసకోవాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ తెలిపారు. బస్ టికెట్ల ధరల పెంపుతో సామాన్య ప్రజల తో పాటు ప్రతి విద్యార్థికి హార్దిక బారం పడుతుందని ఆయన తెలిపారు. గ్రామాల్లో నీ విద్యార్థుల తల్లిదండ్రులు రోజు వారి కులి పనులు, ఉపాధి కూలీ పని చేసి తమపిల్లాలను పై చదువులకు పంపిస్తున్నారు. ఇటుపక్క నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగాయని ఆయన అవేదన వ్యక్తం చేశారు. మహిళలకూ ఉచిత బస్ ప్రయాణం భారాన్ని స్టూడెంట్ పై రుద్దడం సరికాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ ము కాని. ఆర్టీసి అధికారులు స్పందించి వెంటనే పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.

## ఏనుగు జంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 10):రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఏనుగు జంగారెడ్డిని నియమించడంతో జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ తుక్కుగూడ లోని కేఎల్ఆర్ ఆఫీసులో ఏనుగు జంగారెడ్డిని, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు నవీన్ గౌడ్, నవాజ్, మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మంబాపూర్‌లో రోడ్డు పై పడ్డ కంకరపై జారి పడ్డ ద్విచక్ర వహానం

- ఇద్దరికి యువకులకు గాయాలు
- కంకర టిప్పర్‌లను అడ్డుకున్న గ్రామస్థులు



ఓవర్ లోడ్‌తో వెళుతున్న సుద్ద డంపర్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 10)ః** తాండూరు– హైద్రాబాద్ ప్రధాన రహదారిపై పెద్దేముల్ మండల మంబాపూర్ వద్ద కంకర, సుద్ద టిప్పర్‌లు ఓవర్ లోడ్‌తో రావడం, రోడ్ల పై కంకర, సుద్దతో పడటంతో ద్విచక్ర వహణ దారులు జారి కింద పడిపోతున్నారు.మంగళవారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామం వద్ద ఇద్దరు యువకులు రోడ్డుపై పడిన కంకరలో ద్వి చక్ర వహనంలు పడిపోవడం, స్వల్ప గాయాలు కావడంతో గ్రామస్థులు అగ్రహించారు. ఓవర్ లోడ్‌తో వెళుతున్న డంపర్‌లను అడ్డుకున్నారు.ప్రమాదానికి గురైన ఇద్దరు యువకులను ఆర్ఎంపీ డాక్టర్‌ల వద్ద ప్రథమ చికిత్సలు చేయించి వారిని పంపించారు. ఈ విషయాన్ని తెలసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఓవర్ లోడ్‌తో వెళుతున్న డంపర్‌లను పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.గత మూడు నెలల నుండి ఓవర్ లోడ్‌తో సుద్ద, కంకర టిప్పర్‌లతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పోలీస్, రెవెన్యూ , మైన్స్ అధికారులకు పలు మార్లు విన్నవించిన లాభం లేకపోవడంతో రోడ్డు పై ఎక్కవలసి వచ్చిందని మంబాపూర్ గ్రామస్థులు మండి పడుతున్నారు.



పెద్దేముల్ మండల మంబాపూర్ వద్ద అధిక లోడ్‌తో డంపర్‌లు వెళ్ల రాదని చెబుతున్నా ప్రజలు

వివరాల్లోకి వెళితే పెద్దేముల్ మండల రెగోండి గ్రామ శివారుల్లో ఉన్న కంకర మిషన్ నుండి రాత్రి పగలు తేడా లేకుండా ఓవర్ లోడ్‌తో కంకర తరలిస్తున్నారు.దీంతో పలు మార్లు ప్రమాదాలు జరిగాయి. రోడ్డు పై పడిన కంకరతో పలు గ్రామాల ప్రజలు కింద పడి గాయాల పాలయ్యారు. దీంతో మంబాపూర్‌తో పాటు రెగోండి, కొండాపూర్, మదనంతపూర్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు ఓవర్ లోడ్‌తో వెళుతున్న టిప్పర్‌ల పై చర్యలు తీసుకోవాలని పలు మార్లు పెద్దేముల్ పోలీస్, రెవెన్యూ, మైన్స్ అధికారులకు విన్న వించారు.

దీంతో ఎవరు స్పందించక పోవడంతో పలు మార్లు మంబాపూర్ గ్రామస్థులు వాటిని అడ్డుకున్నారు. ఆ సమయంలో ఓవర్ లోడ్ వేయమంటు చెప్పి మళ్లీ ఓవర్‌లోడ్ వేయడంతో మళ్లీ రోడ్లపై వహణదారులు పడటం, గాయాలు కావడం, ఆసుపత్రులకు వెళ్లటం జరిగిన ఎవరు పట్టించుకోవడం లేదు.మంగళవారం హైద్రాబాద్ నుండి తాండూరు వస్తున్న విశాల్ అనే యువకుడితో పాటు తోటి స్నేహితుడు ద్వి చక్రవహనంపై వస్తున్నారు.మంబాపూర్ సమీపంకు రాగానే స్పీడ్ బ్రేక్ వద్ద ఓ వైపు గుంత , మరో వైపు రోడ్డు పై పడిన కంకరలో వహనంలో సహ పడిపోయారు. యువకులు వహనం కాస్త నిదానంగా నడుపడం వల్ల ప్రమాదం చిన్నగా తగిలింది.లేదా ప్రాణాలు పోయోదని గ్రామస్థులు అంటున్నారు.అదే సమయంలో అటుగ వస్తున్న తాండూరు సీఐ వహానాలను గమనించి గ్రామస్థులతో మాట్లాడారు.అందుకు వారు జరిగిన విషయాన్ని గ్రామస్థులు సీఐకి తెలియచేశారు.వెంటనే డంపర్‌లను పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తప్పకుండా వారి పై చర్యలతో పాటు ఓవర్ లోడ్‌తో వెళ్లకుండా చుస్తామని పోలీసులు చెప్పడంతో గ్రామస్థులు అక్కడి నుండి వెళ్లిపోయారు.



ఓవర్ లోడ్‌తో వెళుతున్న డంపర్‌లను అడ్డుకున్న గ్రామ స్థలు



పోలీసులు వచ్చి పోలీస్ స్టేషన్‌కు డంపర్‌లను తరలిస్తున్న దృశ్యం

## టీబీ లక్ష్మణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి

– డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ శ్వేత యాదవ్
– టీబీ వ్యాది నిర్మూలనపై పెద్దేముల్‌లో అవగాహణ



పెద్దేముల్‌లో టీబీ వ్యాది నిర్మూలనపై అవగాహణ కల్పిస్తున్న వైద్యులు బుచ్చిబాబు, శ్వేత

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 10)ః** దేశ వ్యాప్తంగా టీబీ నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించిందని పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బుచ్చిబాబు అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ శ్వేత యాదవ్ నేతృత్వంలో టీబీ ముక్త్ భారత్ అబియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. (యన్‌సీడీ ) వ్యాదులు స్కీనింగ్ అనే ఆశంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వ్యాది నిర్ధారణ జరిగే విషయాన్ని వివరించారు. రక్తపోటు హెచ్ఐవి , ఓల్డ్ టీబీ, డయాలసిన్, క్యాన్సర్ లాంటి వ్యాదులపై అవగాహణ కల్పించారు.టీబీ లక్ష్యణాలు ఉన్న వ్యక్తులకు కళ్ల పరీక్ష చేయడం,ఎక్స్‌రేలు తీయడం జరుగుతుందని డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ శ్వేత యాదవ్‌లు తెలియచేశారు.ఓ వేళ ఎక్స్‌రే అవసరం వస్తే తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని పెర్కోన్నారు.వ్యాది నిర్ధారణ జరిగితే ఆరు నెలల వరకు వ్యాది గ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణి చేస్తామని , ఆలాగే వారికి నెలకు పోషణ కొరకు ప్రభుత్వం రూ.1000 ఇవ్వటం జరుగుతుంద న్నారు. ప్రజలు టీబీ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.టీబీ వ్యాది లక్ష్యణాలు ఏమైన కనబడితే వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంను సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అరుణకుమారి, సుగుణ,హరిశంకర్, అనిత, హర్షవర్ధన్‌రెడ్డి, సంతోష్, శీరిష, అనూష, మల్లెశ్వరి, పుష్పతో పాటు గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు ఏలాంటి సమస్యలు లేకుండా చుడాలి

◆ పునప్రారంభం వరకు తరగతి గదులు, తాగునీటి వసతి శుభ్రపరుచుకోవాలి ◆ పెద్దేముల్ ఎంఈఓ నర్సింగ్‌రావు



మాట్లాడుతున్న ఎంఈఓ నర్సింగ్‌రావు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 10)ః** ఈ నెల 12 నుండి పున ప్రారంభం కానున్నన్న పాఠశాలలను ఇప్పటి నుండి అప్పటి వరకు పాఠశాల గదులు, తాగునీటి వసతి, టాయిలేట్స్‌తో పాటు ఇతర సమస్యలు లేకుండా చుడాలని పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బడిబాటతో పాటు పాఠశాలల పున ప్రారంభం విషయమై మండల పాఠశాలల ప్రదానోపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రతన్‌సింగ్‌తో పాటు ఎంఈఓ నర్సింగ్‌రావు పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పాఠశాలల పున ప్రారంభంలో బడిభయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేల చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలకు వచ్చిన విద్యార్థుల తల్లి తండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచిత నోట్ బుక్‌లతో పాటు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్‌లు అందచేయాలన్నారు.సర్కారు బడులకు వచ్చె విద్యార్థులకు ఏలాంటి సమస్యలు రాకుండా చుసే బాద్యత ప్రదానోపాధ్యాయులు, ఉపాద్యాయులపై ఉందన్నారు. విద్యార్థులకు మంచి భోదన చేసి మండలంలో ఆదర్శ పాఠశాలగా తయారు చేయాలని ఎంపీడీఓ రతన్‌సింగ్ సూచించారు. గత రెండు సంవత్సరాల నుండి పదిలో ఉత్తీర్ణత శాతం తగ్గుతున్నందున వచ్చె ఏడాదైన వందకు వంద శాతం వచ్చేల కృషి చేయాలని తెలియచేశారు. ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని, ఈ విషయాన్ని గ్రామాలల్లో ప్రజలకు తెలియచేయాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడులకు వచ్చేల తల్లి తండ్రులు కూడ సహకారం తప్పకుండా ఉండాలని పలువురు తెలియచేవారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

# ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దు

▶▶ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ శ్రీదేవి(ఐఏఎస్) ▶▶ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ▶▶ ఎమ్మెల్యే కాలె యాదయ్య





చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 10) :ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయోద్దని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ శ్రీదేవి(ఐఏఎస్) అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం చేవెళ్ల మున్సిపల్‌కార్యాలయం ఆవరణలో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ శ్రీదేవి(ఐఏఎస్) ప్రారంభించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ.... మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి వారి సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే పెద్ద పెద్ద జబ్బులకు దారి తీస్తుందన్నారు. మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే వార్డులన్ని శుభ్రంగా ఉంటాయన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. దేశంలో మరోసారి కరోనా భయం సమీపిస్తుందని, అందరూ మాస్కులు ధరించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. కాలుష్యంతో ప్రతి ఒక్కరు ఆనారోగ్యాలబారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు.మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ ప్రజలు సహకరించాలని సూచించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మిస్ట్రేషన్, మున్సిపల్ ప్రత్యేకాధికారి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ పలుగు కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు మోహన్‌రెడ్డి, జహంగీర్, రమేష్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, సోసైటి డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు రవీందర్, బల్వంత్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి మణిహారిక, సిబ్బంది రాఘవేందర్, అమరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వందరోజుల కార్యక్రమంలో భాగంగా డ్రైనేజీ, చెత్త వ్యర్థాలను తొలగించే అవగాహన సదస్సు

▶▶ పారిశుద్ధ్య సిబ్బందికి హెల్త్ క్యాంపు ▶▶ అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు... కమిషనర్ ఆర్. జ్ఞానేశ్వర్





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 10): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో డ్రైనేజీ, చెత్త వ్యర్థాలను తొలగించే సదస్సు, అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా హెల్త్ క్యాంప్ నిర్వహించిన కమిషనర్ ఆర్. జ్ఞానేశ్వర్. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 25వ డివిజన్ ఎన్.బి.ఆర్ కాలనీలో మున్సిపల్ సిబ్బందితోపాటు కమిషనర్ మంగళవారం పర్యటించి కాలనీలో గల సమస్యలు తెలుసుకుని డ్రైనేజీ సమస్య నిమిత్తం డ్రైనేజీలో చెత్త వ్యర్థాలను తొలగించి, అదేవిధంగా 29వ డివిజన్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యు పి హెచ్ సి) వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత తో పారిశుధ్య సిబ్బందికి హెల్త్ క్యాంప్ ను కమిషనర్ ఆర్. జ్ఞానేశ్వర్ నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు వైద్యం నిర్వహించి మెడిసిన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకన్న, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, టౌన్ మిషిన్ కోఆర్డినేటర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వార్డ్ ఆఫీసర్లు, పారిశుధ్య సిబ్బంది, కాలనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## సిఎం చిత్రపటానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 10):మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రాష్ట్రమంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఆమనగల్లు మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్థులు కడ్తాల్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిని చేయడంతో ముదిరాజ్ సంక్షేమశాఖ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజ్ కులానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామినిచ్చి నేడు ఇచ్చిన మాట నిలుపుకున్నారన్నారు. బీసి, ఎస్సి,ఎస్టీ వర్గాలకు మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పిస్తూ ఆయా వర్గాల ఎమ్మెల్యేలను రాష్ట్ర మంత్రి వర్గంలో తిసుకోవడం కాంగ్రెస్ పార్టీకి వెనుకబడిన కులాల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వాకిటి శ్రీహరికి మంత్రివర్గంలో స్థానం కల్పించిన ముఖ్యమంత్రికి ఏఎమ్‌సి చైర్మన్ గీత నర్సింహ్మముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అర్కోటం బాల్‌రాజ్ ముదిరాజ్ , ముదిరాజ్ సంఘం , కాంగ్రెస్ నాయకులు కేశని యాదయ్య, ఎర్రోళ్ల చెన్నయ్య, రాఘవేందర్, నర్సింహ్మ, జంగయ్య, శ్రీకాంత్, వెంకటేష్, అంజయ్య, కృష్ణ, నర్సింహ్మ, బుచ్చయ్య, యాదగిరి, సాయి, రాములు, జంగయ్య, మహావీర్, వెంకటయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఏనుగు జంగారెడ్డి

**పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జంగారెడ్డి**





కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 10): కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. 96 మంది నేతలకు కాంగ్రె కమిటీలో కీలక పదవులు అప్పగిస్తూ సోమవారం జాబితా విడుదల చేసింది. కందుకూరు మండల దెబ్బడగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శిగా నియమితులయ్యారు. మంగళవారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని, అధిష్టానం గుర్తించి రాష్ట్రంలో కీలక బాధ్యతలు అందించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేంవత్‌రెడ్డి, పీసీసీ మహేష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన లక్ష్యాలను నెరవేర్చడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుపై న్యాయం గెలిచింది

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 10): తుక్కుగూడ మున్సిపాలిటీ లోని మంఖాల్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మత ప్రాతిపదికన స్థానికేతరులకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలతో కలిసి చేసిన మా ఏడాది పోరాటం ఫలించి, మా డిమాండ్ లకు అనుగుణంగా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం కోర్టు తీర్పును స్వాగతిస్తూ ఆయన మాట్లాడుతూ..తమ రాజకీయ లబ్ధికోసం తుక్కుగూడ మున్సిపాలిటీని ఇండ్లను పాతబస్తీ వారికి ఇవ్వలనుకున్న గత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తీర్పు చెంపపెట్టులాంటిదని, గత ప్రభుత్వంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి తమ హక్కులకోసం పోరాటం చేస్తున్న 300 మందికి పైగా మహిళలపై అధికార బలాన్ని ప్రయోగించి అన్యాయంగా అరెస్టు చేయించింది, న్యాయం కోసం, పేదల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని అణచివేయాలని ఎన్నో ప్రయత్నాలు చేసినా, చివరికి న్యాయం గెలిచిందని అన్నారు. స్థానికులకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని మేము చేసిన పోరాటానికి సహకరించి మద్దతుగా నిలిచిన ప్రజలకు, మంఖాల్ డబుల్ బెడ్ రూమ్ సాధన సమితికి, వివిధ సంఘాలకు హృదయ పూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు. న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు కేవలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధికి మాత్రమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇండ్ల కేటాయింపులకు వర్తిస్తుందని, ప్రభుత్వం న్యాయస్థానం ఇచ్చిన తీర్పును వక్రీకరించకుండా, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కడ్తాల్ మండలంలో కొనసాగుతున్న భూ భారతి సదస్సులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 10): భూసమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు కడ్తాల్ మండలంలో కొనసాగుతున్నాయి. భూములకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించడానికి ఈ సదస్సు లను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ముంతాజ్ బేగం తెలిపారు. సదస్సుల్లో భాగంగా మంగళవారం కడ్తాల్ మండలం సాలార్ పూర్, ఏక్‌రాజ్‌గూడ లకు చెందిన రైతుల నుండి కడ్తాల్ రైతు వేదిక లో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో దరకాస్తులు తీసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్ధార్ మాట్లాడుతూ గతంలో ధరణి పోర్టలో రైతులు అనేక సమస్యలను పరిష్కారం దొరకక సతమతమవుతున్న రైతుల నుండి దరఖాస్తులు తీసుకొని వాటిని సరిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి ఆదిత్య, ఆర్ ఐ రాజురెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# "పాత్రికేయ వృత్తికి శిక్షణే బలం!"

◆ నూతన సాంకేతికత, నూతన చట్టాలపై అవగాహన అవసరం - మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ◆ జిల్లా అభివృద్ధిపై సమాచారం ఇవ్వడంలో పాత్రికేయుల పాత్ర కీలకం ◆ అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి



పాత్రికేయులను ఉద్దేశించి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 10):**"పాత్రికేయులు మారుతున్న సాంకేతికతను అంగీకరిస్తూ, సమాజం పట్ల తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి. వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచుకునే ఈ తరహా శిక్షణల ద్వారా పత్రికా రంగానికి కొత్త దిశలు ప్రారంభమవుతాయి," అని మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి స్పష్టంచేశారు. నాంపల్లిలోని మీడియా అకాడమీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పాత్రికేయుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ..."సామాజిక బాధ్యతతో కూడిన విలువలే జర్నలిజానికి ప్రాణం. నిజాయితీ, పారదర్శకతే పాఠకుల నమ్మకానికి మెరుగులు వేసే దారులు. నూతన సాంకేతికతను వినియోగించి సమాచారాన్ని విశ్లేషణాత్మకంగా ప్రజలకు అందించాల్సిన అవసరం ఉంది," అన్నారు. అలాగే, ఇటీవల ముద్రిత మరియు డిజిటల్ మీడియాలపై అమల్లోకి వచ్చిన నూతన చట్టాలపై పాత్రికేయులకు వివరమైన అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ..."మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ప్రస్తుతం 70 శాతం ప్రాంతం జిహెచ్ఎంసి పరిధిలోకి మారింది. ఇందిరమ్మ ఇల్లు, ధాన్యం కొనుగోలు, మూడు నెలల సరిపడా సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రభుత్వ చిత్తశుద్ధితో అమలవుతున్నాయి అని సెలవిచ్చారు. ఇలాంటి శిక్షణ తరగతులు పాత్రికేయులకు నైపుణ్య పరంగా మార్గనిర్దేశకంగా నిలుస్తాయి. సమాజానికి సమాచారాన్ని సమర్థవంతంగా అందించేందుకు ఇవి దోహదపడతాయి," అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సీనియర్ జర్నలిస్టులు కథన రచన, డిజిటల్ జర్నలిజం, ఫ్యాక్ట్ చెకింగ్, ప్రస్తుతం మారుతున్న మీడియా ధోరణులు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతటితో కాక, లైవ్ డెమోస్, ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. అనంతరం, శిక్షణలో పాల్గొన్న పాత్రికేయులకు చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.



# హబ్సిగూడ బస్తీ దవాఖానను పరిశీలించిన జిల్లా వైద్యాధికారిణి డా. సీ. ఉమా గౌరీ

◆ వర్షాకాలం ముందు జాగ్రత్త చర్యలపై సూచనలు - దోమల కారణమైన జ్వరాల నివారణకు సమన్విత చర్యలకు ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 10):**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని హబ్సిగూడ బస్తీ దవాఖానను సందర్శించిన జిల్లా వైద్యాధికారిణి డా. సీ. ఉమా గౌరీ, ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహిస్తూ, ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.


మంగళవారం ఆమె హబ్సిగూడలోని బస్తీ దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానలో అందుతున్న వైద్యసేవలపై సమీక్ష నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో ముఖాముఖి చర్చలు జరిపి, సేవల నాణ్యతపై సమాచారం తీసుకున్నారు.

వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి దోమల వల్ల వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిఎచ్ఎంసి శాఖతో సమన్వయం చేస్తూ దవాఖానలు, ఆరోగ్య కేంద్రాల్లో మోశన్ సిక్నెస్, జ్వరాలకు సంబంధించిన మందులు, సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆమె స్పష్టం చేశారు.

"ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. వర్షాకాలంలో ఎలాంటి అలసత్వానికి తావు ఉండకూడదు," అని ఆమె స్పష్టం చేశారు.

బస్తీ దవాఖానల్లో దినసరి సేవల నాణ్యతను మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. అవసరమైతే అదనపు సిబ్బంది నియామకంపై పరిశీలన జరిపేందుకు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్శనతో బస్తీ వాసుల్లో విశ్వాసం పెరిగినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు.






దవాఖానలో రికార్డులను తనిఖీ చేస్తున్న డిఎం అండ్ హెచ్ఓ డా. ఉమా గౌరీ

# టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ధారాసింగ్

◆ అధిస్టానం సేవలను గుర్తించి
◆ మరోసారి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవకాశం



రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్న ధారాసింగ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 10):**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా పెద్దేముల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పదవిని రెండవ సారి ధారాసింగ్ దక్కించుకున్నాడు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి జడ్పీటీసీ వరకు, జిల్లా రాష్ట్ర స్థాయిల్లో తనదైన ముద్ర వేసుకోని కాంగ్రెస్ పార్టీలో ఒక నమ్మకుడిగా, రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు ధారాసింగ్. దీంతో తెలంగాణ ప్రత్యేక కాంగ్రెస్ కమిటి ఏఐసీసీ ధారాసింగ్‌ను నియిమిం చడంతో పెద్దేముల్ మండలంలోని కాంగ్రెస్ నాయకుల్లో ఓ సంతోషాన్ని నింపింది. తెలంగాణ కాంగ్రెస్ కమిటి స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి నాయకత్వంలో మరింత పార్టీని ముందుకు తీసుకెళుతామని మండల నాయకులు అంటున్నారు. దీంతో ధారాసింగ్ కేంద్ర పార్టీ అధిష్టానానికి , స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశాడు. మరోసారి టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ధారాసింగ్‌కు తాండూరు నియోజక వర్గ , పెద్దేముల్, బషీరాబాద్‌తో పాటు పలు మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శుభకాంక్షలు తెలియచేశారు.

## పోచారం మున్సిపాలిటీ బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కోన మల్లేష్ ఏకగ్రీవ ఎన్నిక



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్10):** పోచారం మున్సిపాలిటీ లో పార్టీ బలోపేతానికి ఐక్యతో ముందుకు సాగుతానని బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కోన మల్లేష్ తెలిపారు. తను పార్టీకి అందించిన సేవలను గుర్తించి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ఆదేశాలను పాటిస్తూ మున్సిపాలిటీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా పనిచేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే విధంగా కార్యకర్తలు పనిచేయాలని, పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు.



**ధారూర్,మేజర్ న్యూస్ (జూన్ 10):** మండల పరిధిలోని దోర్నాల్ గ్రామ శివారు లోని సర్వే నెంబర్:113 లో గల మరియ ఫీడ్ (బొక్కల ఫ్యాక్టరీ) కి సంబంచిన డీసీఎం వాహనాలను గ్రామస్తులు కంపెనీకి వెళ్తుండగా గ్రామంలో నిలిపి వేసి అడ్డుకొని రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు గ్రామస్తులు గత రెండు రోజులుగా ఫ్యాక్టరీ ద్వారా భయంకరమైన దుర్వాసన రావడంతో తీవ్ర అస్వస్థతతో వాంతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయం లో పశు వ్యర్థాల వాహనాలను గ్రామం లోకి తీసుకు వచ్చి ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తాసిల్దార్ సాజిదా బేగం,సీఐ రఘు రాములు,ఎస్సై అనిత పోలీస్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని సర్ది చెప్పే ప్రయత్నం చేయగా గ్రామస్తులు వినకపోవడంతో మంగళవారం ఆర్డీవో వాస్తు చంద్ర,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి భారీగా పోలీసు బలగాలతో మోహరించారు. ఆందోళన చేస్తున్న గ్రామస్తులకు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా కంపెనీని మూసివేయాలని గ్రామస్తులు పట్టు పట్టడంతో పొల్యూషన్ బోర్డ్ ఏఈఎస్ సుదర్శన్, ఏఈ ఈ శరత్ కంపెనీని సీజ్ చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

# రాజకీయాలకు చోటు లేకుండా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత నర్సింహ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 10 ) రాజకీయాలకు చోటు లేకుండా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలి అనిమార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ చెప్పారు. మంగళవారం ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ.... నియోజ కవర్గంలో నిఆమనగల్లు, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు ఆమెతెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 4 గ్రామపంచాయతీ భవనాలు, 8 అంగన్వాడి భవనాలకు రూ.1.76 కోట్లు నిధులు మంజూరైనట్లు ఆమె చెప్పారు. కడ్తాల మండలం మక్త మాదారం, ఆమనగల్లు మండలం చెన్నంపల్లి, తలకొండపల్లి మండలం దేవుని పడకల్, మాడుగుల మండలం జయరాం తండా గ్రామపంచాయతీలకు పంచాయతీ భవనాలు మంజూరైనట్లు గీత వివరించారు. ఈజీఎస్ ద్వారా ఒక్కో భవన నిర్మాణానికి రూ. 20 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. అదేవిధంగా నల్లవారి పల్లి, అందుగుల, మంగళపల్లి, చెన్నకేశవ కాలనీ, తలకొండపల్లి, రాంపూర్, గోవిందా యి పల్లి, నార్లకుంట తండాలలో అంగన్వాడి కేంద్రాలకు భవనాలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ. 12 లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని యాట గీతా వివరించారు. రెండో విడత మరిన్ని గ్రామపంచాయతీలకు గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణాలకు, అంగన్వాడి కేంద్రాలకు భవనాలు మంజూరు కావడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో త్వరలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. రాజకీయాలకు చోటు లేకుండా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి కి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం


## సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్ న్యూస్( జూన్ 10): రైతులను పరామర్శకు వెళ్లిన సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ అన్నారు. రైతులకు వ్యతిరేకంగా భూములు సేకరించి విషపు వ్యర్థ పదార్థాలు వెదజల్లే కంపెనీలను ప్రజలు జన నివాసాల మధ్య పరిశ్రమల నెలకొల్పడంతో దానిని వ్యతిరేకిస్తే రైతులపై దాడిచేసి గాయపరిస్తే వారిపై కేసులను నమోదు చేయడం దారుణమన్నారు. రైతులకు సీపీఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ప్రసన్న కుమార్ శర్మ నియామకం

## హర్షం వ్యక్తం చేస్తున్న మండల నాయకులు, ప్రజలు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 10) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ సోమవారం ప్రకటించింది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసన్న కుమార్ శర్మను నియమించారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ శర్మను టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ప్రసన్న కుమార్ శర్మ పేర్కొన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో రంగారెడ్డి జిల్లాలో పాదయాత్రలో కీలకపాత్ర నిర్వహించారు. మంచాల గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. ప్రసన్న కుమార్ శర్మ నియామకం పట్ల మండల ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆలయ నిర్మాణం, ఉత్సవాలకు సహకారం హర్షణీయం

## గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపిన పవన్ యాదవ్, నరేష్ యాదవ్‌లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 10):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామంలోని దొంతరాల గుట్టపై నూతనంగా నిర్మించిన మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి, ఉత్సవాలను విజయవంతం చేయడంలో గ్రామస్తులు సహకారం అందించడం హర్షణీయమని యాతం పవన్ కుమార్ యాదవ్, పేరమోని నరేష్ యాదవ్ లు అన్నారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, గొల్ల కేతమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని అన్ని విధాల సహకరించిన గ్రామస్తులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి, ఉత్సవాలకు సహకరించడంతోపాటు, స్వామి వారి ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటుచేసిన, గ్రామానికి చెందిన వైష్ణోయ్ గ్రూప్ డైరెక్టర్ ఎద్ల కృష్ణారెడ్డిని ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దొంతరాల గుట్టపై శ్రీ మల్లన్న స్వామి ఆలయ నిర్మాణంలో గ్రామస్తులతోపాటు, బయటి ప్రాంతాల వారు కూడా సహకారం అందించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ప్రాచీనమైన దొంతరాల గుట్టపై నూతనంగా ఆలయ నిర్మాణం పూర్తి చేసుకోవడం పట్ల గ్రామస్తులు కూడా సంతోషంగా ఉన్నారన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో విద్యాసంస్థల దోపిడిని కట్టడి చేయాలి : దుడ్డు ప్రణయ్



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 10) నర్సింగి పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు పరాకాష్టకు చేరాయి అని మండిపడ్డ రాజేంద్రనగర్ నియోజ కవర్గం ఎన్. ఎస్ .యు. ఐ .అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యా హక్కును తుంగలో తొక్కి ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల పై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం కారణంగా పాఠశాలల యాజమానులు వారికి ఇష్టం వచ్చినట్టు విద్యార్థులపై అధిక ఫీజుల భారం మోపుతున్నారు వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి తక్కువ ధరకు దొరికే పాఠ్యపుస్తకాలు . యూనిఫామ్ లను అధిక ధరలకు వారి పాఠశాలలోనే కొనుగోలు చేసే విధంగా నిబంధనలు పెట్టి వేల రూపాయలను దండుకుంటున్నారు అని మండిపడ్డారు . దీనితో ఆగకుండా వివిధ కారణాలు చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారుల నియంత్రణ లేకపోవడంతో యధేచ్ఛగా విద్యాలయాలను వ్యాపార సంస్థలుగా మార్చారు అని అన్నారు.నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేసిన ఫీజులు వెనక్కి తిరిగి చెల్లింపులు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.బలవంతపు పుస్తకాలు. యూనిఫాంల విక్రయాలపై తక్షణమే నిషేధం విధించాలి అని వ్యాఖ్యానించారు.నియంత్రణలకు లోబడకుండా నడుస్తున్న విద్యాసంస్థల గుర్తింపులు రద్దు చేయాలి డిమాండ్ చేశారు.

# తడిచెత్త, పొడిచెత్త వేరు చేయాలి : కమిషనర్ వాణి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 10): తడి చెత్తను పొడి చెత్తను వే రుచేయాలని ప్రజలకు అవగాహన క ల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వాణి తెలిపారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాలలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా తడి పొడి చెత్తలను వేరుచేయాలని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.రావిర్యాలలో 20 విధి కుక్కలను బ్లూ క్రాస్ సొసైటి వారి ఆధ్వర్యంలో పట్టుకొని స్టెరిలేషన్ చేయడం కొరకు పంపించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ సౌమిక్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ స్ఫూర్తి, వార్డు అధికారి అశోక్, ప్రశాంత్ పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు నాణ్యమైన భవిష్యత్తుకు వేదిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల



ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రసాద్

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 10):గ్రామీణ యువతకు నాణ్యమైన భవిష్యత్తుకు వేదిక బడంగ్ పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అని ప్రధానాచార్యులు ప్రొఫెసర్ డాక్టర్ ప్రసాద్ అన్నారు. ఆయన మంగళవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ బడంగ్ పేట్ గ్రామీణ ప్రాంత యువతకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ విద్యా శిక్షణ ఉపాధి అవకాశాలలో ముందడుగు వేస్తున్న బడంగ్ పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2021 లో స్థాపించినప్పటి నుండి ఆశాజనకంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నేటి టెక్నాలజీ ఆధారిత ప్రపంచానికి అనుగుణంగా మారుతూ గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త దారులు వేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రస్తుత ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్ ద్వారా ప్రవేశ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. రెండో విడత నమోదు మే 30 నుండి జూన్ 8 వరకు పూర్తి కాగా జూన్ 18న సీట్లు కేటాయింపడం జరుగుతుందని, తరగతులు జూన్ 30న ప్రారంభం కానున్నాయని దీనితో పాటు దోస్త్ మూడో విడత వివరాలు కూడా విడుదల అయ్యాయని అన్నారు. దోస్త్ మూడో విడత అడ్మిషన్ షెడ్యూల్ 2025 ఆన్లైన్ నమోదు వెబ్ ఆప్షన్లు జూన్ 13 నుండి 19 వరకు సీట్లు కేటాయింపు, జూన్ 23 సెల్ఫ్ రిపోర్టింగ్ 28 వరకు తరగతులు ప్రారంభం అవుతాయని జూన్ 30 అని తెలిపారు. ఇది చివరి అవకాశం కావచ్చునని ఇంకా డిగ్రీ కోర్సుల్లో చేరని విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థించారు. బడంగ్ పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ బి ఏ తెలుగు ఇంగ్లీష్ మీడియం బిఎస్సి లైఫ్ సైన్స్ ఫిజికల్ సైన్స్ కాకుండా కేవలం విద్యనే కాక విద్యార్థులు నైపుణ్య అభివృద్ధి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉద్యోగ అవకాశాల కోసం ప్లేస్మెంట్ శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్న కళాశాలని అన్నారు. కార్పొరేట్ రంగాలలో స్థిరమైన ఉద్యోగాలకై విద్యార్థులను సంసిద్ధం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో అందుబాటులో ఉన్న నాణ్యమైన వసతులు తక్కువ ఖర్చుతో సుస్థిర విద్య మౌలిక వసతులు భద్రతా వాతావరణం గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ లక్షణాలన్నిటినీ సమృద్ధిగా కలిగి ఉండి విద్యార్థుల విశ్వాసాన్ని పొందిన ఏకైక సంస్థ బడంగ్ పేట్ డిగ్రీ కళాశాల అని ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రసాదు పత్రికల ద్వారా తెలియజేశారు.

# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 10) : చేవెళ్ల మండలంలో రెవెన్యూ సదస్సులు శరవేగంగా జరుగుతున్నాయి. రెవెన్యూ సదస్సులో భాగంగా దామరిగిద్ద, పామెన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. దామరిగిద్దలో 19, పామెనలో 32ఫిర్యాదులు వచ్చాయని తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భూసమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూవివాద సమస్యలు ఉన్నవారు పట్టాపాసుబుక్ సర్వే నెంబర్ లోపాలు, పాస్‌బుక్‌లో పట్టాదారుని పేరు తప్పు దొర్లడం, ఇతర సమస్యలు తప్పుగా ఉన్నవారు ఇంకేమైన లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకోవడానికి భూభారతి రెవెన్యూ సదస్సు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశంగుప్తా, నాయకులు అనిల్, అంజయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 10): తరతరాలుగా వివక్షతకు గురి అయిన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలు ఎస్సీ వర్గీకరణ ద్వారా పొందుతున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట్ ప్రజా భవన్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహేశ్వరం నియోజకవర్గం సమావేశం జిల్లా నాయకులు బోర్ర రవి మాదిగ అధ్యక్షతను వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన వారు మాట్లాడుతూ... సమాజంలో అనేక అవమానాలు అవహేళనకు గురి అవుతున్న మాదిగలకు అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని హక్కులను రాజకీయ చైతన్యాన్ని అందించడమే కాదు పాలకులు విస్మరించిన పార్టీలు ప్రతిపక్షాలు పట్టించుకోని పలు ప్రజా సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకుని ప్రజల కోసం పాలకుల మెడను ఉంచి పోరాటాల ద్వారా ఫలితాలు సమాజానికి అందించడం సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని అన్నారు. మాదిగ సమాజానికి దక్కవలసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోపక్క నిరాదరణకు గురి అయిన వర్గాలైన వికలాంగులు వృద్ధులు, వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగిందని అన్నారు. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పథకం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు మహిళా భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలైన ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలని తెలిపారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు తీసుకువస్తే ఆ తెచ్చిన రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణతో అందరికీ పనికి మందకృష్ణ మాదిగ చరిత్రకు ఎక్కారని అందుకే రిజర్వేషన్లు అన్న నాణానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకవైపు అయితే మరోవైపు మందకృష్ణ మాదిగ నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు రావు గళ్ళ బాబు మాదిగ, బక్కని రవి మాదిగ, ఎర్ర కృష్ణ మాదిగ, ఎర్ర గణేష్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ, జంగయ్య మాదిగ, పాండు మాదిగ, కృష్ణ మాదిగ, శ్రీశైలం మాదిగ, అమృష్ మాదిగ, సుధాకర్ మాదిగ, డీకే నరసింహ మాదిగ, పగడాల వెంకటేష్ మాదిగ, ఆనంద మాదిగ, దానయ్య మాదిగ, నరసింహ మాదిగ, శివకుమార్ మాదిగ, రామారావు మాదిగ, కిష్టయ్య మాదిగ, జనార్ధన్ మాదిగ,చిట్టూ మాదిగ, ప్రభాకర్ మాదిగ, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేసారం ప్రజలకు 70ఏళ్లుగా చేవెళ్లతో అనుబంధం

## –చేవెళ్ల వార్డుల నుంచి కేసారం వార్డులో ఓట్లు కలపాలి

## –మల్కాపూర్ ఓట్లు తమ వార్డులో కలపొద్దు



చేవెళ్ల,మేజర్న్యూస్(జూన్ 10) : కేసారం గ్రామ ప్రజలకు చేవెళ్లతో 70ఏళ్లుగా అను బంధం ఉందని, మల్కాపూర్ వార్డు ఓట్లు తమ కేసారం వార్డులో కలపొద్దని కేసారం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల రమేష్గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా జాయింట్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మిస్టేషన్, మున్సిపల్ ప్రత్యేకాధికారి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్రావులకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్లకు కేసారం గ్రామం ఎన్నో ఏళ్లుగా అనుబంధ గ్రామంగా ఉందని, 2018లో కేసారం గ్రామం ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడిందన్నారు. 5ఏళ్లు గ్రామపంచాయతీగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపాలిటీలో కేసారం గ్రామం విలీనమైందన్నారు. వార్డుల విభజనలో కేసారం గ్రామంలో 889 ఓట్లు ఉన్నాయని, 600ఓట్లు మల్కాపూర్ వార్డు నుంచి తమ వార్డులో కలపొద్దని వేడుకున్నారు. కేసారం వార్డుకు తక్కువ పడే ఓట్లను చేవెళ్ల వార్డుల నుంచి తీసుకోవాలని, మల్కాపూర్ ఓట్లు తమకు వద్దని తెలిపారు. తమ గ్రామ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా చేవెళ్లకు అనుబంధం ఉందని, పనిబాట వాళ్లు, ఇతర పనులు చేవెళ్ల నుంచి చేసుకుంటామని, తమను చేవెళ్ల వార్డులోనే విలీనం చేయాలని వేడుకున్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కాసుల సుధాకర్గౌడ్, వెంకటేష్గౌడ్, ఆశోక్గౌడ్, రాజుగౌడ్, రవీందర్గౌడ్, పెంటయ్య, కళ్లెంలా శ్రీకాంత్, నరేందర్గౌడ్, మహేందర్, శ్రీనివాస్గౌడ్, రాజశేఖర్రెడ్డి, గోపాల్రెడ్డి తదితరులు ఉన్నారు.

# మొహబ్బత్కి దుకాణ్లో ముస్లింలకు స్థానం లేదా: షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 10):తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో ఒక్క ముస్లిం నాయకుడికి కూడా స్థానం కల్పించకపోవడం, తన కపట స్వభావాన్ని బహిర్గతం చేసిందని జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ అన్నారు. రాష్ట్రంలో ముస్లిం జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ తెలంగాణ చరిత్రలో మొదటిసారిగా క్యాబినెట్ లో ముస్లిం ప్రాతినిధ్యం లేకపోవడం దారుణమని అన్నారు. రాహుల్ గాంధీ తెరిచిన 'మొహబ్బత్ కి దుకాణ్ ' లో ముస్లింలకు స్థానం లేదా అని ప్రశ్నించారు. నిత్యం సామాజిక న్యాయం గురించి గొంతు చించుకునే రాహుల్ గాంధీకి తెలంగాణలో సామాజిక న్యాయం పాటించడం గుర్తుకు రావడం లేదా అని, కాంగ్రెస్ ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారన్నారు. వారికి అధికారంలో భాగస్వామ్యం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ప్రముఖ ముస్లిం నాయకుడు మహమ్మద్ మహమూద్ అలీ నీ హోం మంత్రిగా నియమించి ముస్లిం సమాజానికి గౌరవప్రదమైన ప్రాతినిధ్యం కల్పించారని గుర్తుచేశారు. ఇది కేసిఆర్ సమన్యాయ పాలనకు నిదర్శనం అని, కాంగ్రెస్ ముస్లిం సమాజం విశ్వాసాన్ని, ఆకాంక్షలను తుంగలో తొక్కుతోందన్నారు. కాంగ్రెస్ లోని మైనార్టీ నాయకులు ఇప్పటికైనా తమ పార్టీ రాజకీయ లాభాల కోసం ముస్లిం సమాజాన్ని ఉపయోగించుకుంటున్న నిజ స్వరూపాన్ని ప్రజలు గుర్తించాలని షర్ఫుద్దీన్ హమేద్ తెలిపారు.

# సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : తాసిల్దార్ సిహెచ్ లలిత



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 10) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ లలిత అన్నారు. మంగళవారం పట్టణంలోని రైతు వేదికలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని రైతులతో మాట్లాడారు రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారితో మాట్లాడుతూ . భూ సమస్యల గురించి రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు ఇస్తే వాటిని పరిశీలించి న్యాయం చేస్తామని ఆమె చెప్పారు. పట్టణంలో గత రెండు రోజులుగా కొనసాగిన రెవెన్యూ సదస్సులో 208 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు అవగాహన సదస్సు నిర్వహించిన బిజెఎంసి కమిషనర్






గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 10)మహిళలు ఎవరిపైన ఆధారపడకుండా స్వశక్తితో ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు.మంగళవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోకమిషనర్ – డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక లో భాగంగా కమిషనర్ బి. శరత్ చంద్ర నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు. బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి మహిళల స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండాలని. అందుకు నూతన సంఘాల ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆర్థిక పరిపుష్టి మరియు మహిళ సాధికారతను సాదించుటకు . సూచనలు సలహాలు మరియు అవసరమగు సహాయ సహకారాలు అందించుటకు ఎల్లపుడు ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ టి. పర్వతాల , టిఎంసి ఎస్. శ్రీలత , సెక్షన్ అసిస్టెంట్ సూర్యప్రకాష్ , ఆర్ పిలు మరియు ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 10): యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, మామిడిపల్లి, ముదిరాజ్ కాలనీలో ఉంటున్న శ్రీ రాకోటి మురళి మోహన్ సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అతనికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అతని కుమారుడు రాకోటి దివ్య సాయి (19) ఇంటర్మీడియట్ వరకు చదువుకొని, నీట్ పరీక్ష రాసి ఇంట్లోనే ఉంటున్నాడు. అయితే ఈ నెల 9న ఉదయం 6 గంటలకు, రాకోటి మురళి మోహన్ భార్య విజయవాడలోని శ్రీ చైతన్య కళాశాలలో తన కుమార్తెను చేర్పించడానికి వెళ్ళింది. అదే రోజు ఉదయం 8 గంటలకు మురళీమోహన్ తన డ్యూటీకి వెళ్ళాడు. ఆ సమయంలో అతని కుమారుడు దివ్యసాయి ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. మధ్యాహ్నం 12:45 గంటలకు మురళీమోహన్ ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంటికి తాళం వేసి ఉంది. ఇంట్లో తన కుమారుడు కనిపించలేదు. దీంతో మురళీమోహన్ తన కుమారుడు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో గల బంధువుల వద్ద వెతికిన అతని ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో మురళి మోహన్ పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నిరుపేద కుటుంబ మహిళలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:11): మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళా బీమమ్మ కూతురు పెళ్లి ఇటీవల జరిగింది. స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, వారి యొక్క బీద పరిస్థితిని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు వివరించారు. అంజయ్య యాదవ్ వెంటనే స్పందించి స్థానిక నాయకులు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, ఇస్మాయిల్ ల ద్వారా హార్దిక సహాయాన్ని బిమమ్మకు అందజేశారు.

# ప్రైవేట్‌లో పేదలకు 'ఉచితం' అందేనా!

- 25 శాతం ఉచిత సీట్లపై తల్లిదండ్రుల ఎదురుచూపులు
- ఫీజులు చెల్లించలేక అవస్థలు
- విద్యా హక్కు చట్టం అమలుపై సందిగ్ధం

**మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 10) :** విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు పేదలకు, దివ్యాంగులకు కేటాయించాలన్నా చట్టం అమలుపై సందిగ్ధం నెలకొంది. ఫలితంగా ఏళ్లుగా పేదలు కార్పోరేట్ విద్యకు దూరమవుతున్నారు. విద్యా హక్కు చట్టం -2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు నిరుపేద, దివ్యాంగ విద్యార్థులకు కేటాయించి ఉచిత విద్యనందించాల్సి ఉంది. కానీ ఏళ్లుగా ఈ చట్టం అమలు కావడం లేదు. తాజాగా ఈ విద్యాసంవత్సరం నుంచి విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు తెలపింది. ఈ నేపథ్యంలో పేద విద్యార్థుల్లో , తల్లిదండ్రుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఈ ఏడాది నుంచైనా విద్యాహక్కు చట్టం అమలవుతుందో లేదోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చట్టం అమలైతే 25 శాతం మందికి ప్రయోజనం కలుగనుంది.

**★ 16 ఏళ్లుగా నిరీక్షణే...**

2009లో విద్యాహక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం ప్రైవేట్ స్కూల్‌లలో 25 శాతం మంది పేద విద్యార్థులను చదివించాలని అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఉచిత నిర్భంద విద్యలో భాగంగా ఈ చట్టాన్ని కార్యాచరణలో చూపించాల్సి ఉంది. జీవో 44ను అమలు చేయాల్సి ఉన్నా.. 15 ఏళ్లుగా అమలు చేయడం లేదు. విద్యాశాఖ అధికారులు జీవోను గానీ, చట్టాన్ని గానీ, అమలు చేయడంలో విఫలమవుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజామాన్యాలు పేద, ధనిక అనే తేడా లేకుండా పిల్లల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు.




**అమలుపై దృష్టి పెట్టాలి**



విద్యాహక్కు చట్టం పక్కాగా అమలు చేయాలి. చట్టం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి. అనేక మంది పేద పిల్లలకు ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారు. నిరుపేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని విద్యాహక్కు చట్టాన్ని, జీవో 44ను పకడ్బందీగా అమలు చేసి పేద పిల్లలకు న్యాయం చేయాలి.

– బి. శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

# మేకల కాపరికి వెళ్లిన 12 ఏళ్ల చిన్నారిపై గుండు పడి మృతి

### – మరో ఇద్దరు చిన్నారులకు తప్పిన ప్రమాదం




గుండు పైన పడి మృతి చెందిన చిన్నారి వైష్ణవి



చిన్నారి వైష్ణవి (ఫైల్ ఫోటో)

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 10):** మేకల కాపరిగ వెళ్లిన సుమారు 12ఏళ్ల చిన్నారిపై గుండు పడి మృతిచెందిన సంఘటన మంగళవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. పోలీసులు - గ్రామస్థులు తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల ఉషానాయక్‌తండాకు చెందిన చందర్- అంభికకు చెందిన సుమారు 12ఏళ్ల కుతురు వైష్ణవితో పాటు మరో ఇద్దరు చిన్నారులు వేసవి సెలవులు కావడంతో మేకల కాపరిగ వెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మేకల కాపరిగ వెళ్లిన చిన్నారులు ఓ రాయిపై ఆడుకుంటుగా వైష్ణవి అనే అమ్మాయి గుంతలు పడిపోగా , రాయి దొర్లుకుంటు వచ్చి వైష్ణవిపై పడగా అది గమనించిన గ్రామస్థులు జేసీబీ సహయంతో పడిన గుండును తీశారు. వెంటనే చికిత్స నిమిత్తం తాండూరుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వైష్ణవి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. దీంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. వారితో పాటు మరో ఇద్దరు చిన్నారులకు గాయాలైనట్లు సమాచారం. చిన్నారి మృతి తల్లి , తండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దేముల్ పోలీసులు తెలియచేశారు.



# బస్తీ దవాఖానాల్లో ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### వాక్-ఇన్ ఇంటర్వ్యూకు దరఖాస్తులు ఆహ్వానం - డా. సీ ఉమాగౌరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్, 10):** జిల్లాలోని బస్తీ దవాఖానాల్లో ఖాళీగా ఉన్న వైద్యాధికారి పోస్టుల భర్తీకి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ నియామకాలు జరగనున్నాయని, ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. సీ ఉమాగౌరి తెలిపారు.

**అర్హతలు:**

ఎంబీబీఎస్ డిగ్రీ కలిగి ఉండి, తెలంగాణ వైద్య మండలిలో నమోదు కావాల్సి ఉంటుంది. వయస్సు కనిష్ఠం 18 సంవత్సరాల నుండి గరిష్టం 44 సంవత్సరాల లోపు ఉండాలి. కేటగిరీల ప్రకారం వయో పరిమితిలో సడలింపులు కూడా ఉన్నాయి:

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీ (నాన్-క్రీమీ లేయర్): 5 సంవత్సరాలు

ఎక్స్-సర్వీసుమెన్/వుమెన్ (ఎస్సీ, ఎస్టీ, బీసీ): 5 సంవత్సరాలు

ఎక్స్-సర్వీసుమెన్/వుమెన్ (ఓసీ): 3 సంవత్సరాలు

అంగవైకల్యం కలిగిన అభ్యర్థులు: 10 సంవత్సరాలు

**ఇంటర్వ్యూ వివరాలు:**

వాక్-ఇన్ ఇంటర్వ్యూ 13 జూన్ 2025 తేదీన ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరగనుంది. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారమ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో కలిపి మేడ్చల్ జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసు కాంప్లెక్స్, 1వ అంతస్తు, F1 - అంతాయిపల్లి - 500078 వద్ద సమర్పించాలి.

దరఖాస్తు ఫారమ్ ఎక్కడ పొందాలి?

అభ్యర్థులు దరఖాస్తు ఫారమ్ మరియు ఇతర సమాచారాన్ని జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://medchal-malkajgiri.telangana.gov.in ద్వారా పొందవచ్చు.

# మణికొండలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..




**మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 10):** కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో భాగంగా ఆకర్షితులై కాంగ్రెస్‌పార్టీలో పలువరు చేరుతున్నారు. రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపల్‌కి చెందిన సినినటి మధుకృష్ణ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్ ఆద్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుకృష్ణా మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు మణికొండ మున్సిపల్‌లోని అభివృద్దిని చూసి తాను పార్టీలో జాయిన్ అయినట్లు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, భాద్యతగా ఉండానని తాను తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, పురుషొత్తం, శైలజ, మైనార్టి అధ్యక్షులు హజీ, సినియర్ నాయకులు బుద్దొలు శ్రీరాములు, శ్రవణ్‌కుమార్, గంగాధర్, నార్సింగ్ మార్కెట్ కమిటి డైరెక్టర్ బాల్‌రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొమటి కుంట భూమిని కాపాడాలి

### రెవెన్యూ సదస్సులో ధరఖాస్తు అందించిన రైతులు

**కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 10):** కందుకూరు మండలం ధన్నారంలో సర్వే నంబర్ 16లో ఉన్న కోమటి కుంట భూమిని కాపాడాలని తాహసీల్దార్ కె.గోపాల్‌కు రైతులు ధరఖాస్తు అందించారు. రెవెన్యూ సదస్సులో భాగంగా ధన్నారంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ధరఖాస్తు అందిస్తూ అట్టి భూమిపై 410/2024 కోర్టు కేసు ఉన్నందున భూమిపై అమ్మకాలు కొనుగోలు జరగకుండా చూడాలని తాహసీల్దార్‌ను కోరారు.



రెవెన్యూ సదస్సులో ధరఖాస్తు అందిస్తున్న రైతులు

# బాధిత కుటుంబానికి తుంకి రమేష్ పరామర్శ...

### 10 వేల ఆర్థిక సహాయం అందజేత



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 10):** అలియా బాద్ పురపాలక సంఘం పరిధిలోని మజీద్ పూర్ కు చెందిన పురపాలక సంఘం లో పని చేసే ఈటబోయిన పోచయ్య తల్లి సత్తెమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న శామీర్ పేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ వారి కుటుంబనికి ప్రగాడా సానుభూతి తెలియజేసి తన వంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తుంకి రమేష్ మాట్లాడుతూ.,...

బాధిత కుటుంబానికి ఎల్లవేళలా నా సహాయ సహకారాలు ఉంటాయని, గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన తన వంతు సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడూరి నర్మదా, నాయకులు గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, కుడుముల వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలి

## –సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




చేవెళ్ల,మేజర్‌న్యూస్‌(జూన్ 10) ః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం సీపీఐ మండల మహాసభ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి ఆధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి హాజరైన పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.... కేంద్రలలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై, మైనార్టీలపై దాడులు పెరిగాయని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, బడాబాబులకు, బడాపారిశ్రామికవేత్తల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికే పనిచేస్తుందన్నారు. చేవెళ్లలోని 75 సర్వే నెంబర్‌లో పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని, గుడిసెవాసులకు మౌలిక సధుపాయాలు, మంచినీటి, కరెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. అంతకుముందు సిపిఐ జెండా ఎగరవేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. 11మంది కార్యవర్గ సభ్యులతో కమిటీ ప్రకటించారు. మండల కార్యదర్శిగా సత్తిరెడ్డిని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, నాయకులు అంజయ్య, సుధీర్, కృష్ణగౌడ్, మీనాక్షి, జయమ్మ, బాబురావు, పాపయ్య, వినోద, సత్యనారాయణ, అంజిరెడ్డి, మల్లారెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# మాల సమితి డివిజన్ అధ్యక్షుడిగా శ్యామ్ కుమార్ నియామకం

## సన్మానించిన ఎమ్మెల్యే దానం నాగేందర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ మాల సమితి హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడిగా నియమితులైన శ్యామ్ కుమార్ ను ఎమ్మెల్యే దానం నాగేందర్ సత్కరించి అభినందించారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి , వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాజు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ... మాల సమితిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శాయశక్తుల పనిచేస్తాన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే, మాల సమితి నేతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పెంచిన బస్సు పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలి : జి.శ్రీనివాసులు



కాప్రా, మేజర్ న్యూస్:పెంచిన బస్సు పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలని సిపిఎం కాప్రా సర్కిల్ కార్యదర్శి జి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బస్ పాస్ చార్జీలను 20% పెంచడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై ఒక్కొక్కరికి నెలకు 200 నుండి 300 రూపాయలు ఆర్థిక భారం పడుతోందన్నారు.తెలంగాణ ఆర్టీసీ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించి,పాత బస్సు పాస్ చార్జీలన్ని యధావిధిగా కొనసాగించాలన్నారు. లేనిచో ప్రజలు ఆర్టీసీ రవాణాకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని, ముఖ్యంగా స్కూల్ విద్యార్థుల పైన భారం పడుతుందన్నారు.ఎన్నికలలో రాజకీయ లబ్ధి కోసం మహా లక్ష్మి ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం అరకొర బస్సులతో ఏర్పాటు చేసి ఆ భారాన్ని ఇప్పుడు బస్సు పాసుల ద్వారా సమకూర్చుకోవడం దారుణమన్నారు. ఇకనైనా పెంచిన బస్ పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన లను చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత నరేందర్ గౌడ్ జన్మదిన వేడుక



కాప్రా, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ కాప్రా డివిజన్ సీనియర్ నాయకులు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాల యం ధర్మకర్త పి.నరేందర్ గౌడ్ జన్మదిన వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకు డు,మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, లక్ష్మీ చెన్న కేశవ స్వామి దేవస్థానం ధర్మ కర్తలు పడమటి మల్లారెడ్డి, పి.బాబురావు, శ్రీధర్ రెడ్డి, జి.సత్యనారాయణ, డివిజన్ కాంగ్రెస్ నాయకు లు సంతోష్ చారి,టి.శ్రీహరి ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్ లైవ్ యాక్షన్ రూపంలో మళ్లీ తెరపైకి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : డ్రీమ్‌వర్క్స్ యానిమేషన్, యూనివర్సల్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించిన హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్ లైవ్ యాక్షన్ వెర్షన్ జూన్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. వైకింగ్ ప్రపంచం, అగ్ని శ్వాసించే డ్రాగన్‌ల నేపథ్యంలో సాగే ఈ సాహస కథ సరికొత్త రూపంలో ప్రేక్షకులను అలరించనుంది. డీన్ డెబ్లోయిస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మాసన్ థేమ్స్ (హికప్‌గా), నికో పార్కర్ (ఆస్ట్రిడ్‌గా), గెరార్డ్ బట్లర్ (స్టోయిక్ ది వాస్ట్‌గా) ముఖ్యపాత్రలు పోషించారు.ఈ నేపథ్యంలో నటుడు గెరార్డ్ బట్లర్ స్పందిస్తూ, “ఈ కథకు నేను ఎప్పుడూ నన్ను సంరక్షకుడిగా చూసుకున్నాను. ఇది ఒక కుటుంబంలో భాగమైన అనుభూతిని కలిగించింది. స్టోయిక్ పాత్రను మళ్ళీ చేయడం గౌరవంగా అనిపించింది,” అని పేర్కొన్నారు.ఫ్యాంటసీ, స్నేహం, ధైర్యం, మార్పు అనే భావోద్వేగాలతో నిండిన ఈ చిత్రం %–% నైట్ ఫ్యూరీ డ్రాగన్ టూత్‌లెస్ మరియు యువ వైకింగ్ హికప్ మధ్య అద్భుత బంధాన్ని ఆధారంగా చేసుకొని, భయం, పారంపర్యం, శత్రుత్వాలపై ప్రేమ, అర్థవంతమైన జీవన మార్గాల విజయాన్ని చూపిస్తుంది.లైవ్ యాక్షన్ మాధ్యమంలో మరింత నిజమైన అనుభూతిని పంచేందుకు అగ్ర శ్రేణి నటీనటులతో పాటు నిక్ ఫ్రాస్ట్, జూలియన్ డెన్నిసన్, గాబ్రియేల్ హోవెల్, బ్రాన్విన్ జేమ్స్, హ్యారీ ట్రెవాల్డ్విన్, రూత్ కాడ్, పీటర్ సెరాఫినోవిచ్, ముర్రే మెక్‌ఆర్థర్‌లు తమ పాత్రలతో సందడి చేయనున్నారు.చలనచిత్ర ప్రియులు మరొకసారి బాల్యంలోకి ప్రయాణించేందుకు సిద్ధమవుతున్నారు. జూన్ 13న విడుదల కాబోతున్న ఈ చిత్రం నోస్టాల్జియాతో పాటు, కొత్త తరం ప్రేక్షకులకు అద్భుత అనుభూతిని పంచనుంది.

# చెగిరెడీ ఘనపూర్‌లో ఘనంగా రెవెన్యూ సదస్సు

**- భూ భారతి చట్టం ద్వారా అందరి రైతుల కష్టాలు తీర్చడమే రైతు సదస్సు.**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్ 11): మండల పరిధిలోని చేగీ రెడ్డి ఘనపూర్ లో మంగళవారం నాడు ఘనంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో ధరణి అనే ఓ పెద్ద మహమ్మారిని తీసుకొచ్చి రైతులను ఎంతో ఇబ్బంది పెట్టారని ఆయన తెలిపారు. అట్టి ధరణి నీ బంగాళా ఖాతం లో వేశారని ఆయన అన్నారు. అదే స్థానం లో భూ భారతి చట్టం తెచ్చారని ఆయన అన్నారు. అనంతరం స్థానిక రెవెన్యూ తహశీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో నీ రైతులకు అవగాహన కల్పిం చామని ఆయన అన్నారు. గ్రామములో మొత్తం దరఖాస్తులు 23. వచ్చాయని ఆయన తెలిపారు. వాటిలో 20. దరఖాస్తులు పరిస్కారించామని తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. మిగతా 3. దరఖాస్తులను రిజెక్ట్ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ ఐ. శ్రీనివాస్ రెడ్డి, సంతోష, రాజు, ప్రవీణ్, చెన్నయ్య, కే. వెంకటయ్య, వెంకటేశ్. గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రావిర్యాలలో ఘనంగా రెవెన్యూ సదస్సు

**- అధిక సంఖ్యలో దరఖాస్తులు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్ 11): మండల పరిధిలోని రవిర్యాల లో మంగళ వారం నాడు నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయి అని మండల రెవెన్యూ అధికారి డిప్యూటీ తహశీల్దార్ భాస్కర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ ఉన్న దరఖాస్తు చేసుకొన వచ్చును అని ఆయన చెప్పారు. గ్రామస్తుల నుండి మొత్తం 90. దరఖాస్తులు వచ్చాయి అని ఆయన అన్నారు. వాటిలో అప్పటికప్పుడే 70. కి పైన దరఖాస్తులను పరిస్కరించమని భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి మహేందర్ గౌడ్. రాకేష్, వెంకటేశ్, రామస్వామి, పద్మ, గ్రామ రైతులు జి. సుధాకర్ రెడ్డి. బ్యాగరి బీమయ్య. మాజీ సర్పంచ్ శివకుమార్. భాస్కర్. రామకృష్ణ. గుట్టం పల్లి సుండు లక్ష్మయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 10)రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం తీసుకొచ్చిందని ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు చెప్పారు. మంగళవారం పట్టణంలోని రైతు వేదిక భవనంలో గత రెండు రోజులుగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులో రైతుల, కాంగ్రెస్ నాయకులతో కలిసి గుర్రం కేశవులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నాయకులతో కలిసి వినతి పత్రాన్ని తహసిల్దార్ లలితకు అందజేశారు. అనంతరం కేశవులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కారానికె రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనుంజయ. మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ ఖాద్రి రైతులు, పాల్గొన్నారు.